జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 13-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 309 పేజీలు: 4 వెల : రూ.7

# ధర్మాన మౌనం



**✻ కింజరాపు దూకుడు**

**✻ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొరవడిన వ్యూహం**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 12 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలో ఓ వెలుగు వెలిగిన నేత.. పార్టీల్లో కీలక పదవులు, ప్రజల్లో అపార ప్రజాదరణ.. కానీ ఇప్పుడు మౌనంలోకి జారిపోయారు. ధర్మాన ప్రసాదరావు రాజకీయ జీవితం ఒక దశలో ముఖ్యమంత్రి పదవికి చేరువయ్యింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం, అతని వారసత్వానికి దక్కే గట్టి పోటీదారుల్లో ధర్మాన ఒకరు. కానీ ఆ అవకాశం చివరికి కిరణ్ కుమార్ రెడ్డికి దక్కింది. శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో ఒకప్పుడు కీలక నేతగా వెలుగొందిన ధర్మాన ప్రసాదరావు, ప్రస్తుతం రాజకీయ రంగంలో మౌనంగా ఉండటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆయన రాజకీయ ప్రస్థానం గ్రామ సర్పంచ్‌గా ప్రారంభమై, ఆరుగురు ముఖ్య మంత్రుల కేబినెట్లలో మంత్రిగా సేవలందించడం వరకు విస్తరించింది. వంశధార ప్రాజెక్టు, రిమ్స్ మెడికల్ కాలేజ్, 80 అడుగుల రోడ్ విస్తరణ, పొన్నాడ వంతెన నిర్మాణం, కొత్త వంతెనలు, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్.. ఇవన్నీ జిల్లా రూపురేఖలు మార్చే పనులు. ఇవే ఆయన దూరదృష్టికి నిదర్శనాలు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆయన శక్తి తగ్గలేదు. రెవెన్యూ మంత్రిగా కూడా పని చేశారు. అందులో తనదైన ముద్ర వేశారు. అయితే, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆయన రాజకీయంగా వెనకడుగు వేసినట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నిరాశను కలిగిస్తోంది. ఎన్నికల్లో ఓటమితో పాటు, పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండటంతో వైఎస్సార్ కాంగ్రెస్ శ్రేణులు అయోమయంలో పడ్డాయి. ఇప్పటికీ జిల్లా నాయకత్వాన్ని ధర్మాన కుటుంబం నిర్వహించినా, ధర్మాన ప్రసాద్ రావు ప్రత్యక్ష వ్యూహాల్లో లేకపోవడం పార్టీ ఉత్సాహాన్ని కొంత తగ్గిస్తోంది. పార్టీ శ్రేణుల్లో ఆయన మౌనం పలు సందేహాలకు దారి తీస్తోంది. ఇదే సమయంలో టీడీపీ తరఫున కింజరాపు కుటుంబం స్పష్టమైన లీడర్‌గా ఎదుగుతోంది. జాతీయస్థాయిలో కూడ కింజరాపు రామ్మోహన్ నాయుడు పేరు అధికంగా చర్చకు వస్తోంది. ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్‌కు ఆధారం ధర్మాన కుటుంబం కాగా, మరోవైపు టీడీపీకి కింజరాపులే నావిగేటర్లు. ధర్మాన అభిమానుల మాటల్లో చెప్పాలంటే "ఇప్పుడే ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకోవడంలో అర్థం లేదు, 2029కి సిద్ధమవుతుంటారు." కానీ... ఈ మౌనం ఎంతవరకూ వ్యూహాత్మకం? పార్టీ శ్రేణుల్లో ఈ ప్రశ్నే ఎక్కువ వినిపిస్తోంది. మొత్తానికి 2024 ఎన్నికలు చాలామంది తలరాతల్ని తారుమారు చేశాయి. ఆ తారుమారులో ఒక కీలక మైన పేరు ధర్మాన ప్రసాదరావు.

## వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా తమ్మినేని

అమరావతి: వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ)ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 33 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా సజ్జల రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. అలాగే, ప్రాంతీయ సమన్వయకర్తలు పీఏసీకి శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు. ఈ కమిటీలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాంకు చోటు లభించింది. ప్రకటించిన సభ్యుల జాబితాలో ఆయన పేరు మొదటగా ఉండటం విశేషం. తమ్మినేని సీతారాం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయనకు రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో ఆయనకు పీఏసీలో చోటు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నియామకం శ్రీకాకుళం జిల్లా వైసీపీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేసింది. సీనియర్ నాయకుడికి రాష్ట్ర స్థాయి కమిటీలో సముచిత స్థానం లభించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలకు, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ కీలక సూచనలు చేయనుంది. తమ్మినేని సీతారాం తన అనుభవంతో పార్టీకి మరింతగా ఉపయోగపడతారని భావిస్తున్నారు.



K. Sai 953/1000 | Ch. Sravya 929/1000 | A.Ashimitha 483/500 | K. Gunapriya 482/500

## ఇంటర్‌లో ఆమదాలవలస విద్యార్థుల ప్రతిభ

**ఆమదాలవలస, ఏప్రిల్ 12 (వార్త):** ఇంటర్ ఫలితాల్లో ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిషరీష్ విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు అంపోలు అష్మిత 483, కాంచారి గుణప్రియలు 482 మార్కులతో ఒకేషనల్‌లో టాపర్స్‌గా నిలిచారు. ఊట పద్మావతి 473, సిద్ధాంతం స్పందన 469, ఉంగటి కావ్య-461, పైడి లిఖిత-443, తోట ఢిల్లేశ్వరి 416 మార్కులతో సత్తా చాటారు. సత్తా చాటిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామ్ సుందర్, అధ్యాపకులు యం.వి.రమణమూర్తి, టి. సుబ్రహ్మణ్యం, డి. నారాయణరావు, స్వామి అభినందనలు తెలిపారు.

# వేటకు.. విరామం

**✻ 15 నుండి సముద్రంలో చేపల వేట నిషేధం ✻ జూన్ 14 వరకు అమలు ✻ 61 రోజులు వేట నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ ✻ ఒడ్డుకు చేరనున్న బోట్లు**



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 12 (వార్త):** సముద్రంలో చేపలవేటకు ప్రభుత్వం విరామం ప్రకటించింది. ఈ నెల 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు సముద్రంలో వేటను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర మత్స్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సంతానోత్పత్తి సీజన్ కావడంతో 61 రోజుల పాటు వేటను సర్కార్ నిషేధించింది. జీవనోపాధి కోసం కడలి నమ్ముకున్న మత్స్యకారులు ఎన్నో కల్లోలను ఎదుర్కొంటున్నారు. రాత్రి లేదు పగలు లేదు, ఎండ లేదు, వాన లేదు కడలి లోతుల్లో బతుకులు వెతుక్కోవడం మాత్రమే వారికి తెలుసు. తుపానులో సముద్ర అల్లకల్లోలంగా మారిన ఆటుపోట్లను ఎదుర్కొని చేపల వేట కొనసాగిస్తుంటారు. ఎంత కష్టం వచ్చినా సంద్రాన్ని వదలరు తీరానికి దూరం కారు. అలాంటి కడలి తల్లి బిడ్డల బ్రతుకులను నిత్యం అనేక సమస్యలతో బతుకును మత్స్యకారుల పరిస్థితి ఇప్పుడు వేట నిషేధం సుడిగుండంలో కి నెట్టనుంది. మత్స్యకార బ్రతుకులకు బ్రేక్ పడనుంది. ఈ నెల 15 నుండి 61 రోజుల పాటు అంటే జూన్ 14వ తేదీ వరకు ప్రభుత్వం చేపల వేట నిషేధిస్తుంది. చేపల వేట నిషేధం అమలుకు మత్స్య శాఖ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ కాలంలో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా భరోసా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. జిల్లాలో 11 మండలాల్లో 193 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం విస్తరించి ఉంది. సముద్రమే జీవనాధారంగా వందల



కుటుంబాలు జీవనం సాగించే మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. మత్స్య సంపద పునరుత్పత్తిని 61 రోజులపాటు వేట నిషేధం విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి 14వ తేదీ వరకు వేట నిషేధిస్తున్నట్లు మత్స్యకార శాఖ ఇన్చార్జి డిడి వై సత్యనారాయణ వెల్లడించారు. వేట జీవనాధారమైన మత్స్యకారులు రెండు నెలలపాటు వేట లేకపోవడంతో ఆకలితో అలమటించనున్నారు.

వేటకు విరామానికి రెండు మూడు రోజులు ముందుగానే సముద్రంలో వేటకు విరామం పలుకుతారు. బొట్లన్నీ ఒడ్డుకు చేరుకుంటాయి. సముద్రంలో మత్స్య సంపదను పెంపొందించేందుకు ప్రతీ ఏటా వేసవిలో రెండు నెలల పాటు ప్రభుత్వం వాటిని అమలు చేస్తుంది. గతంలో 45 రోజులు మాత్రమే ఉండే నిషేధాన్ని 61 రోజులకు పెంచారు. ఈనెల 15 నుంచి జూన్ 14 వరకు మత్స్యకారులు వేట చేయకూడదు. సంతబొమ్మాళి మండలంలో భావనపాడు, లింగూడు, మరువాడ, మేఘవరం లక్కివలస, మలగాం, జగన్నాథపురం, ఉమిలాడ, వడ్డితాండ్ర, కాపుగోదాయివలస, పంచాయతీలలో సుమారుగా 15000 పైగా మంది మత్స్యకారులు ఉపాధి లేక ఇంటిలో ... మిగతా 5లో

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక





## ఆస్తి పన్ను వడ్డీపై రాయితీ గడువు పెంపు

**పలాస, ఏప్రిల్ 12(వార్త):** ఆస్తి పన్ను వడ్డీ పై 50% రాయితీ గడువును సద్వినియోగం చేసుకోవాలని పట్టణ పుర ప్రజలకు పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను బకాయిదారులకు, ఖాళీ స్థలముల పన్ను బకాయిదారులకు శుభవార్తగా అభివర్ణించారు. గత సంవత్సరం ఆస్తి పన్ను, ఖాళీ స్థలంల పన్ను ని కట్టని వారు సదరు వడ్డీ పై 50 శాతం రాయితీని ప్రభుత్వం వారు ఈనెల 30వ తేదీ వరకు జీవో ఎంఎస్ నెంబర్. 66, 10.04.2025 లో పొడిగించారని, కావున ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని 2024-25 ఆర్థిక సంవత్సరం మరియు అంతకుముందు సంవత్సరములు కూడా కట్టని పన్నుల బకాయిలపై ఉన్న వడ్డీలో 50% రాయితీని పొందగలరని కమిషనర్ ప్రకటనలో తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలు పన్నుపై ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లించిన వారికి 5% రాయితీ కూడా ఇవ్వబడునని కమిషనర్ గారు ప్రకటనలో తెలియజేశారు.కావున పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలందరూ ఈ రెండు అవకాశాలను వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు.

# కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

**-ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 12(వార్త):** కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కోర్టు విధుల్లో కోర్టు కోర్టు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్ళు ప్రతిభ కనబర్చాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి కోర్టు లైజినింగ్ అధికారులకు సూచించారు. పోలీస్ శాఖలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్ర చాలా కీలకం అని అయన అన్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టు రైజింగ్ అధికారులగా విధులు నిర్వహిస్తున్నా కోర్టు ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ తో శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు కేసుల విచారణ, విధానం, వివిధ దశల్లో ఎదురవుతున్న సమస్యలు, సమన్స్,వారంట్స్ అమలు, సాక్ష్యలను కోర్టులో హాజరు పరచడం,కేసు అభియోగ పత్రాలు దాఖలు, ఇతరత్ర విధి విధనాలపై జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన నిందితులకు శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు.సాక్షులను సకాలంలో న్యాయ స్థానంలో హాజరు పరుస్తూ కోర్టు కానిస్టేబుళ్లు తీసుకోవాల్సిన చొరవే అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. కోర్టు వారు జారీ చేసిన వారెంట్లు, సమన్లు నేరస్తులకు సత్వరమే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కానిస్టేబుళ్లకు సూచించారు.కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్సై,సీఐ లకు తెలియజేయాలని సూచించారు. కేసుల వివరాలను కోరు క్యాలెండర్ నందు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,కేసు ట్రయల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సలహాలు, సూచనలు స్వీకరించాలని కోర్టు కానిస్టేబుళ్లను ఎస్పీ ఆదేశించారు. కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు,వారెంట్లు, సమన్లు, సీసీటీఎన్ఎస్ అప్లికేషన్,సీఎంఎస్ (కోర్టు మానిటర్ సిస్టమ్)లో డేటా ఎంటర్ చేయాలన్నారు. దీని ద్వారా ప్రతిరోజు కోర్టులో ప్రక్రియ ఎలా ఉంటుందనేది ఆన్లైన్లో వెంటనే అధికారులకు తెలుస్తుందని, కోర్టు కానిస్టేబుళ్ల పని సులభతరం అవుతుందన్నారు. ప్రతిరోజు కోర్టులో ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినట్లయితే వర్క్ పెండింగ్ లేకుండా ఉంటుందని పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు.

కార్యక్రమంలో (సిఎంఎస్) కోర్టు మానిట రింగ్ సిస్టం ఎస్సై కోటేశ్వరరావు, కోర్టు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ ఏఎస్ఐలు పాల్గొన్నారు.


# ఏఓబీలో కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ దాడులు

## -26,500 లీటర్ల పులిసిన బెల్లం ఊటల ధ్వంసం



**మందస, ఏప్రిల్ 12(వార్త):** ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో ఎక్సైజ్ శాఖాధికారులు దాడులు కొనసాగుతున్నాయి. మహేంద్రగిరుల్లో నాటుసారా తయారీపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు. ఎన్నడూలేని విధంగా ఏపీ, ఒడిశా అధికారుల బృందం నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించడం విశేషంగా చెప్పవచ్చు. ఒడిశాలోని పొట్కాసింగి, బుడజోల, గొంగాపూర్, పురుషోత్తపురం, సింధూర్పూర్, చొడేగాం, గొండ్యాసాయి తదితర ప్రాంతాల్లో అధికారులు దాడులు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన పీఅండ్ఐ, ఎన్ఫోర్స్మెంట్ వింగ్(శ్రీకాకుళం), పీఅండ్ఐ, ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఎంపీపీ(ఇచ్ఛాపురం), పీఅండ్ఐ, ఎన్ఫోర్స్మెంట్ వింగ్(కోటబొమ్మాళి), సోంపేట, పలాస, పీఅండ్ఐ, ఎన్ఫోర్స్మెంట్ వింగ్, ఎస్టీఎఫ్, ఏఈఎస్టీఎఫ్ పలాసకు చెందిన అధికారులు, సిబ్బందితో పాటు ఒడిశాకు చెందిన సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, డిప్యూటీ సూపరింటెండెంట్, అడిషినల్ తహసీల్దార్, ఇన్స్పెక్టర్ ఇన్చార్జ్, సిబ్బందితో కలిపి ఈ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 26,500లీటర్ల ఎఫ్ జే వాష్, 1750లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. అదేవిధంగా 100 కిలోల నల్ల బెల్లం కూడా ధ్వంసం చేశారు. నాటుసారా తయారీకి వినియోగించే సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు.

# ఐఐఐటీలో వ్యాసరచన, క్విజ్ పోటీలు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 12(వార్త):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో ఎప్రిల్ 14 అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. వ్యాసరచనకు మహిళా అభ్యున్నతికి జ్యోతిరావు పూలే కృషి, అదే విధంగా అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అనే అంశాలను ఇవ్వడం జరిగింది. ఇందులో సుమారు 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 70 మంది వ్యాసరచన పోటీలో పాల్గొనగా 100 మంది విద్యార్థులు టీం లుగా ఏర్పడి క్విజ్ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ గారు మాట్లాడుతూ విద్యార్థులు వారిలో సృజనాత్మకత జోడించి ఆనాటి సమాజంలో సామాజికంగా అభివృద్ధికి పాటు పడిన మహనీయుల కృషిని తెలుసుకోవాలి అనే భావనతో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఏవో శ్రీ. ముని రామకృష్ణ గారు మాట్లాడుతూ పి.యూ.సి మరియు ఇంజినీరింగ్ స్థాయిల్లో విద్యార్థులకు సామాజిక వ్యవస్థలపై అవగాహన అవసరం అన్నారు. ఈ వారం రోజులు ఎన్.ఎస్.ఎస్ ఆద్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ లు చేసిన కృషి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి అన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ శ్రీ. గేదెల రవి మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పౌరుడు పూలే, అంబేద్కర్ ల స్ఫూర్తితో సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలి అన్నారు. ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు మాట్లాడుత పూలే, అంబేద్కర్ ఆ ఇద్దరూ ఇద్దరే అని సామాజిక బాధ్యతతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని కాంక్షించారాని కొనియాడారు. మరీ ముఖ్యంగా నేడు వెనుకబడిన తరగతుల వారికి, అణగారిన కులాల వారికి విద్య అందుతుంది అంటే వారి అపారమైన కృషి ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## మందసలో పూలే జయంతి


**మందస, ఏప్రిల్ 12(వార్త):** మందస పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విజ్ఞాన భవన్ లో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో కొత్తపల్లి మోహనరావు అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి జయంతి కార్యక్రమం జరిగింది. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమం లో ఎరుమాకు తులసిదాసు, సంక కాళిదాసు, బడియా వల్లభరావు, మందస సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, ఇప్పిలి శంకర్, పిలక శ్రీను, జడ్యాడ శాంతరావు, డాక్టర్ జయరాం, యానాది వాసు, నగిరి నరసింహమూర్తి, జెన్న దుర్యోధన, దేశి సీతారాం, జెన్న శంకరరావు, అక్కుడు పున్నయ్య తదితరులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో ఎమ్మెల్యే శిరీష



**పలాస, ఏప్రిల్ 12(వార్త):** పలాస నియోజకవర్గంలోని నువ్వలరేవు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి ఉత్సవాల్లో పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష శనివారం పాల్గొన్నారు. అంతకుముందు ఆ గ్రామదేవత బృందావతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామ నవమి ఉత్సవాలను నువ్వలరేవు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు.

## భోగాపురాన్ని భయపెడుతున్న వైరాగి నాగులు



**మందస, ఏప్రిల్ 12(వార్త):** మందస మండలంలోని భోగాపురం గ్రామంలో భారీనాగుల భయం తప్పడంలేదు. రెండు రోజుల వ్యవధిలోనే భారీ నాగుపాములు హల్ చల్ చేయడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. 12 అడుగులకు పైగా ఉన్న వైరాగి (వైరా) నాగులు గ్రామంలో ప్రవేశిస్తున్నాయి. భోగాపురానికి ఓ కొండ, అడవి దగ్గరలో ఉండడంతో ఎండవేడిమికి తట్టుకోలేక పాములు చల్లదనం, నీరు కోసం జనవాసాల మధ్యకు వచ్చేస్తున్నాయని కొంతమంది చెబుతున్నారు. మొదటి రోజు ప్రవేశించిన నాగును స్నేక్ క్యాచర్ పట్టుకుని, అడవిలో విడిచిపెట్టారు. రెండోరోజు గ్రామంలోకి మరో నాగు ప్రవేశించి, హల్చల్ చేయగా.. గ్రామస్తులు ధైర్యంతో దాన్ని అడవిలోకి తరిమేశారు. కాగా, మరికొన్ని నాగుపాములు ఈ కొండ, అడవిలో ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు.

## జయంతోత్సవాలను ఘనంగా జరపాలి

**మెళియాపుట్టి, ఏప్రిల్ 12(వార్త):** పూలే, అంబేద్కర్ జయంతోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్కా కృష్ణయ్య అన్నారు. కుల నిర్మూలన పోరాట సమితి వారి ఆధ్వర్యంలో శనివారం నాడు మెలియాపుట్టి మండలంలో గల సుర్జిని గ్రామంలో కుల నిర్మూలనా పోరాట సమితి వారి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ తదితర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, పీడిత కులాల ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటిద్దాం అని వాడవాడలా పూలే, అంబేద్కర్ జయంతోత్సవలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా కే ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రామారావులు అనేక విషయాలు పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్క క్రిష్ణయ్యతో పాటు జిల్లా అధ్యక్షులు బి. ప్రభాకర్, కార్యదర్శి రాంబాబు, భిమో నాయకో, అప్పారావు, సింహాద్రి, నారాయణ, తులసమ్మ, రామలక్ష్మి, సీతమ్మ, వరలక్ష్మి, అప్పలమ్మ, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# 14న పోలీసు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం రద్దు

**-జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 12(వార్త):** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించవలసిన పజా ఫిర్యాదుల స్వీకరణ పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను రానున్న ఏప్రిల్ 14 వ తేదీన రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీ దారులు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలు ఖర్చు చేసుకుని జిల్లా కేంద్రంగా జిల్లా పోలీసు కార్యాలయానికి వినతులు, సమస్యలు తెలియజేసేందుకు రావద్దు అని కోరారు.



## నేడు కాశీబుగ్గలో పైలా 15వ వర్ధంతి సభ

**పలాస, ఏప్రిల్ 12(వార్త):** శ్రీకాకుళం సాయుధ పోరాట నాయకుడు పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సభ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ కాశీబుగ్గలో 13వ తేదీ నిర్వహిస్తుందని, ఈ సభకు విప్లవాభిమానులు పార్టీ శ్రేణులకు హాజరై జయప్రదం చేయాలని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు విజ్ఞప్తి చేశారు. శనివారం సూదుకొండ న్యూడెమోక్రసీ కార్యాలయం అమరవీరుల స్మారక భవనంలో మాధవరావు మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుద గిరిజన రైతాంగ పోరాట యోధుడు పైలా వాసుదేవరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కేంద్ర కమిటీ సభ్యులు అని తెలిపారు. విప్లవ ఉద్యమంలో మడమ తిప్పని మహనీయుడు పైలవాసుదేవరావు నేటి సమకాలిని పరిస్థితుల్లో పైలాని స్మరించుకోవాలని అన్నారు. కేంద్రంలో మతోన్మాద బ్రాహ్మణీయ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందనీ, అందుకు పైలా నుండి స్ఫూర్తి పొందాలనీ అన్నారు. ఈ సభకు జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షత వహిస్తారనీ, కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, ఒడిస్సా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలచంద్ర సడంగి, ఏపీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి పి ప్రసాద్, పార్టీ రాష్ట్ర నాయకులు వై కొండయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవ్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమణి, పి.డి.యస్.యూ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి ఏఐకేఎంఎస్ నాయకుల గోరకల బాలకృష్ణ ప్రసంగాలు చేస్తారు. అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమాలు సభలో నిర్వహించబడుతున్నాయి. ఈసమావేశంలో ఐఎఫ్టియు నాయకులు బర్ల గోపి ఏఐకేఎం ఎస్ నాయకులు సవర బంగ్లా కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి



**లక్ష్మీనర్సుపేట, ఏప్రిల్ 12(వార్త):** లక్ష్మీనర్సుపేట ప్రాథమిక పాఠశాల నందు వచ్చే విద్యా సంవత్సరం 2025-2026 అడ్మిషన్లు చేర్పుంచుటకు గాను గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డా.ఎం.కె. మిశ్రో మాట్లాడుతూ తమ పాఠశాల ప్రభుత్వ నిబంధనల ప్రకారం మోడల్ ప్రాథమిక పాఠశాల గా రూపొందించబడుతుందనిబీ నాణ్యమైన విద్యబీ మధ్యాహ్నం భోజనంబీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థులు కిట్లుబీ తల్లి కి వందనం మొదలగు ప్రభుత్వ పథకాలు కూడా అందించడం జరుగుతుంది అని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలపర్చుటకు తమ వంతు సహయ సహకారాలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఉపేందబీ అంగన్వాడీ టీచర్లు ఎం.వి.ఎన్.బి. లక్ష్మీ బీబి.అరుద్ర బీ విజయలక్ష్మి బీసంగీత లు పాల్గొన్నారు

## చేపల వేట నిషేధం

**గార, ఏప్రిల్ 12(వార్త):** ఈనెల 15తేదీ నుంచి జూన్ 14 వరకు 61రోజులు పాటు సముద్రంలో చేపల వేట నిషేధించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది ఈరోజుల్లో వేట నిషేదం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ 61రోజుల వ్యవదిలో చేపలు సముద్రజీవులు గుడ్లు, పిల్లలు ఉత్పత్తి చేసే సమయం అయ్యేందున ప్రభుత్వం చేపలు వేట నిషేదించిందన్నారు. వేట నిషేదసమయంలో యంత్రిక బోట్లు, మోటారు బోట్లుతో వేట చెయ్యరాదని ఆయన మత్స్యకారులకు సూచించారు.

## 6 వ వార్డు కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రామారావు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12(వార్త):** మూడు రోజుల క్రితం 6 వ వార్డ్ కౌన్సిలర్ పరపటి మంజులతారెడ్డి తండ్రి జి దేసిరెడ్డి (70) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పిలక సంతు, ప్రకాశరావు పట్నాయక్, ప్రేమా కుమార్, దానయ్య, కేశవరావు, మాధవ్, రాజేష్, నవీవ్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నేతలు ఉన్నారు.



# 450 మందికి బ్యాంకు రుణాల మంజూరు

**-ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమల్లోకి..**

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ప్రకటన**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 12(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 కింద శ్రీకాకుళం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించి భారీ ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలో మొత్తం 450 మంది లబ్ధిదారులకు రూ. 18.74 కోట్ల విలువైన రుణాలను మంజూరు చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తం ఆర్థిక సహాయంలో బ్యాంకుల ద్వారా రూ. 1040.55 లక్షల రుణం, ప్రభుత్వ సబ్సిడీగా రూ. 740.56 లక్షలు, లబ్ధిదారుల వాటాగా రూ. 93.74 లక్షలు ఉంటాయని కలెక్టర్ వివరించారు.ఈ పథకం కింద ట్రాన్స్‌పోర్ట్ రంగంలో 137 మందికి, పారిశ్రామిక, సేవా, వ్యాపార రంగాల్లో 309 మందికి, వ్యవసాయ రంగంలో 4 మందికి రుణాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు చెప్పారు.

**అర్హతలు ఇవే:**

దరఖాస్తుదారు వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. శ్రీకాకుళం జిల్లాకు చెందినవారై ఉండాలి. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు తప్పనిసరి. ట్రాన్స్‌పోర్ట్ రంగానికి దరఖాస్తు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జ్ ఉండాలి.

**ఒక్క రేషన్ కార్డుపై ఒకరికి మాత్రమే లబ్ధి:**

గతంలో రుణం తీసుకుని తిరిగి చెల్లించని వారు అర్హులు కారు. ఈ పథకానికి అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14 నుంచి మే 10 వరకు తమ గ్రామ/వార్డు సచివాలయాల్లో గానీ, లేదా ఇతర ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఆన్‌లైన్ దరఖాస్తు కోసం https://apobmms.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఆధార్ కార్డు రేషన్ కార్డ్ కుల ధ్రువీకరణ పత్రము పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో వెబ్ సైట్ లో వివరాల



నమోదు అనంతరము మండల అభివృద్ధి అధికారి లేదా మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించవచ్చని చెప్పారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని భావిస్తున్నాం," అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభిప్రాయపడ్డారు.

# ప్రజలతో మమేకమే పల్లెనిద్ర ముఖ్య ఉద్దేశం

**గార, ఏప్రిల్ 12(వార్త):** ప్రజలతో మమేకమై ప్రజలు ఎదురకొంటున్న సమస్య లకు పరిష్కరించడమే పల్లెనిద్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఎంఎల్ఏ గోండు శంకర్ అన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలో చివరి గ్రామం అలాగే అతిపెద్ద మత్స్యకార గ్రామం అయిన బంధరువానిపెట నుంచి శ్రీకారం చుట్టడం జరిగింది అని అయన పేర్కొన్నారు. సుమారుగా రెండు రోజులు పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రస్తుతం పేరుకుపోయిన సమస్యలను గ్రామస్థులుకు అడిగి తెలుసుకోవడంతో పాటు స్వయంగా పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి వాటి అభివృద్ధికీ కేటాయించిన నిధులను పక్కదారి పట్టించడంతో సమస్యలు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెల్లో రహదారులు నిర్మాణం కొరకు పల్లెపండగ కార్యక్రమం రూపకల్పన చెయ్యడంతో పల్లెల్లో కొత్త కల సంతరించుకుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. 15వ ఆర్థికసంఘం నిధులుతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు,



తాగునీరు వంటి మౌలిక సదుపాయలు కలిపించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలోని వసతి గృహంలో విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మరునాడు గ్రామంలోని రచ్చబండ వద్ద గ్రామస్థులుతో మమేకమై ముఖాముకి మాట్లాడి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వివరించి వారినుంచి వినతులు స్వీకరించారు. గ్రామంలోని సమస్యలను అవగాహన కల్పించికొని పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జనసేన కృషితోనే రైల్వే బ్రిడ్జిల మంజూరు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12(వార్త):** కొలిగాం అండర్ పాసింగ్ కోసం గత రెండు ఏళ్లుగా ఇచ్ఛాపురం జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో రైల్వే అండర్ పాసింగ్ నిర్మాణం చేపట్టాలని రైల్వే అధికారులకు, ఎంపీ, ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు అందించడం మరియు శాంతియుత ధర్నా లు చేయడం జరిగింది. 2023 లో ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ కి భువనేశ్వర్ లో జనసేన నాయకులుతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2023 జూలై లో రైల్వే డి అర్ ఎం కి కుర్ధాలో,2024 ఫిబ్రవరి లో ఈస్ట్ కోస్ట్ జనరల్ మేనేజర్ కి, భువనేశ్వర్,2024 జులై లో జనరల్ మేనేజర్( ఈస్ట్ కోస్ట్ రైల్వే -భువనేశ్వర్ ) మరియు కుర్ధా డివిజన్,అధికారులు కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు సెప్టెంబర్ లోజనరల్ మేనేజర్ (ఈస్ట్ కోస్ట్ రైల్వే ), ఎంపీ రామ్మోహన్ నాయుడు కి,ఎమ్మెల్యే అశోక్ బాబు కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా పుల్లల శ్యామ్ సుందర్ స్ఫూర్తి తో శాంతియుత నిరసన దీక్షకు పూనుకోవడం రైల్వే పోలీస్ లు మరియు స్థానిక పోలీస్ లు దాసరి రాజు ని మరియు జనసేన నాయకుల్ని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఆ తరువాత పోలీస్ అనుమతి తో రైల్వే అధికారులు కు వినతి పత్రం అందించడం జరిగింది.ఇలా ఎన్నోసార్లు వినతి పత్రాలు సమర్పించినా సమస్య పరిష్కారం కోసం అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. చివరకు 2025 ఫిబ్రవరి లో రైల్వే జి ఎం ఇచ్ఛాపురం వస్తున్నారని తెలుసుకొని ఆ రోజు స్థానిక విద్య సంస్థల సహాయంతో విద్యార్థులతో కలిసి ర్యాలీ కి పిలుపు ఇవ్వడం జరిగింది.అప్పుడే రైల్వే జి ఎం కి మరోసారి వినతి పత్రం ఇచ్చి సమస్య తీవ్రతను జనసేన నాయకులతో కలిసి ఇది 30 వేల మంది చుట్టూ ప్రక్కల 20 గ్రామాల ప్రజల సమస్య అని దాసరి రాజు వివరించారు. అప్పుడు రైల్వే అధికారులు ఇక్కడ బ్రిడ్జి నిర్మాణానికి ఉన్న అవకాశాలను చూస్తాం అని మాట ఇచ్చారు. గత రెండేళ్ల పోరాట ఫలితం గా కొలిగాం అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి అధికారుల నుండి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నిర్ణయం పట్ల దాసరి రాజు హర్షం వ్యక్తం చేస్తూ పోరాటం వాళ్ళ ఏదైనా సాధించ వచ్చునని అన్నారు. అలాగే పరమేశ్వర్ పంక్వాల్ ఈస్ట్ కోస్ట్ రైల్వే జి ఎం.,,హెచ్. ఎస్ భజ్వా డి అర్ ఎం కుర్ధా డివిజన్, అభిషేక్ కుమార్, సీనియర్ ఇంజనీర్(సౌత్ -కుర్ధా డివిజన్ ). కి మరియు కేంద్ర మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు కి,ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్ బాబు కి,ఆదిత్య, స్వర్ణ భారతి, సత్య సాయి విద్య సంస్థలు యాజమాన్యానికి, విధార్థులకు, జనసేన నాయకులకు, జన సైనికులుకు, వీర మహిళలు కు, కూటమి నాయకులకు, ఇచ్ఛాపురం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకాకుళం

# ఆదిత్యునికి ఘనంగా తిరువీధి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 12(వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం లోచైత్రశుద్ధ పౌర్ణమి శనివారం ఉదయం 7-50 గంటల నుంచి సుమంగళి అర్చన, నీలమణిధారణ, నాకబలి ప్రయుక్త చక్రతీర్థం శ్రీ స్వామివారి ఇంద్రపుష్కరిణిలో జరిగింది. తిరువీధి అనంతరం ఉత్సవ మూర్తుల ఆలయ ప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమములు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, ఆలయ పర్యవేక్షకులు యస్ కనకరాజు గారు , సీనియర్ సహాయకులు అట్టాడ శ్రీనివాసరావు, సీనియర సహాయకులు శోభనాద్రి చార్యులు , ఆలయ అర్చకులు, వేద పండితులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణధికారి యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.

### -పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం






**పలాస, ఏప్రిల్ 12(వార్త):** ఇంటర్ ఫలితాల్లో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ ఏడాది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఇంటర్మీడియట్ బోర్డ్ శనివారం ఫలితాలు విడుదల చేసే నేపథ్యంలో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ ఏడాదిలో బైపీసీ విద్యార్థిని నెయ్యిల మౌనిక 966, హెచ్ఈసీ విద్యార్థినిలు రేణుకా సబర్ 924, చెలియా హేమావతి 910, ఎంపీసీ విద్యార్థిని ఆర్. గౌరి 893, సీఎస్ఈ విద్యార్థిని జి.సౌజన్య 899, ఏ అండ్ టీ లో బి.అఖిల 910, సీఈసీ లో సవర నిఖిల 887, ప్రథమ ఏడాదిలో ఎంపీసీ విద్యార్థి గౌతమ్ బెహరా 450/470, సీఎస్ఈ విద్యార్థిని ఎమ్.తపస్వి 473, హెచ్ ఈసీ విద్యార్థిని ఎస్. డేనియా ప్రీతి 462, సీఈసీకి చెందిన సవర మీనాక్షి 449, ఏఅండ్ టీ లో ఎస్. కార్తీక్ 454 మార్కులను సొంతం చేసుకున్నారని ప్రిన్సిపల్ కుప్పిలి నరసింహమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభా వనులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు

### - స్వర్ణ భారతి విద్యార్థుల ప్రతిభ



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12(వార్త):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్వర్ణ భారతి జూనియర్ కాలేజ్ ఇచ్చాపురం విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన పాల శ్రేయ ఎంపీసీ లో 989 మార్కులతో ఉత్తమ స్థాయి ర్యాంకును సాధించింది. అన్వేష త్రిపాఠి 980, పిట్ట లావణ్య 978 , శ్రావణ్ 973 మార్కులను సాధించారు. ప్రథమ సంవత్సరంలో కుసుమ 458, గీత 457, దీపిక 453, గీతాంజలి రానా 423, అయేషా 423.దేవి 421 ఉత్తమ మార్కులతో ప్రతిభను కనబరిచారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్ప గుచ్చాలు ఇచ్చి దుస్సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి, కళాశాల ఇంచార్జ్ చాట్ల రాము రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్స్ జల్లు జయప్రకాష్, కే.సందీప్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### -బాలిగాం ఆదిత్య కళాశాల ప్రభంజనం



**మందస, ఏప్రిల్ 12(వార్త):** మందస మండలం బాలిగాం గ్రామంలో గల ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2025 మార్చిలో జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 1000 మార్కులకు గొరకల గణేష్ 983 మార్కులు, మార్పు కీర్తన 978, ఉగ్రిపల్లి దేవేంద్ర 976, కొండూరు అనూష 968, ఉప్పాడ సందీప్ 951 మార్కులతో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు నెయ్యల యామిని 457, కర్రి నివేదన్ 456, తంగుడు చైత్ర 434 మార్కులతో సత్తా చాటారు. వీరిని ప్రిన్సిపల్స్ బొంగి ప్రవీణ్, మార్పు హరికృష్ణప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.


# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు





**మెళియాపుట్టి, ఏప్రిల్ 12(వార్త):** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులయ్యారు. సాధించారు. దీనికి సంబంధించి చాపర ఎస్ కె కె జూనియర్ కళాశాల నుండి బైపిసి గ్రూప్ నుండి టీ. మనీషా 971 మార్కులు, ఎంపీసీ గ్రూప్ నుండి పేకల శరత్ వంశీ 969, చదువుల జ్ఞానేశ్వర్ రావు 963, టీ. యశ్వంత్ 957, శ్రీధరని 950, ఫస్ట్ ఇయర్ నుండి టీ. పంకజశ్రీ 463, బి సంజయ్ 460 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్. దయానంద్ తెలిపారు. అలాగే స్థానిక ఎస్డిఆర్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బోను తరుణ్ 918 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండగా ద్వితీయ స్థానంలో జస్మిత సబర 911 మార్కులు సాధించారని, ఈ ఏడాది కళాశాల నుండి సెకండ్ ఇయర్ కి సంబంధించి 93 మంది హాజరు కాగా 59 మంది ఉత్తీర్ణత సాధించారని, అలాగే మొదటి సంవత్సరం 123 మంది హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణత సాధించారని, అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపీసీలో 905 మార్కులతో కిరోమని మజ్జి, ఎంపీసీ గ్రూపు ప్రథమ సంవత్సరం నుంచి 445 మార్కులతో సాయి గౌడ్ ప్రథమ స్థానంలో నిలబడగా బైపీసీ నుంచి పౌర్ణమి మజ్జి 382, హెచ్ఈసలో నికిత సబర 469 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్టు కళాశాల ప్రిన్సిపాల్ పైడి పద్మావతి తెలిపారు. అలాగే పెద్దమడి రెసిడెన్షియల్ బాలుర కళాశాల నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ నుండి బైపీసీ గ్రూప్ నుండి ఎం నవీన్ కుమార్ 911, ఎంపీసీ గ్రూప్ నుండి జే. సుమంత్ 876, బీ. డిల్లేశ్వరరావు 847, జే ఉదయ్ కుమార్ 845, మార్కులు సాధించారని, తెలియజేస్తూనే కళాశాల నుండి సెకండియర్ 74 మంది విద్యార్థులు హాజరు కాగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టుగా తెలిపారు.

### -గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**పలాస, ఏప్రిల్ 12(వార్త):** ఇంటర్ ఫలితాల్లో పూండి గోవిందపురం ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాదించి ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రమేష్ పట్నాయక్ అన్నారు.శనివారం ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలు విడుదల చేసిన నేపథ్యంలో కళాశాల విద్యార్థులుసాదించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం బైపీన్లో కోసారి అంజు 350/1000, టెంక సంధ్య 808/1000, ఎంపిసిలో కునుము 812/1990 సీడర్లో విస్ హరవ 903/1000 మార్కులు సాదించాడని అన్నాడు. ప్రథమ సంవత్సర ఎంపీనిలో గుంటు జాస్మిన్ 118/170, బాం: 184/499 బైసీపిలో వంక తులసి 124/440 కిక్కిర కీర్తన 411/441 రవి 404/400 మార్కులు సామిచారని తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం సిఈనలోని అరణ 410/500 హెచ్ పీలో పూం 413/500 తృతీయ సంవత్సరం హెచ్రనీలో టి చిత 1000 మార్కులు సాదించుకున్నారని వెల్లడించారు. విద్యార్థులు శాతం ఉత్తీర్ణత సాదించారని అన్నారు. ప్రదమ ద్వితీయ సంవత్సర అన్ని గ్రూపుల విద్యార లు 400కు పైగా మార్కులు సాధించిరు. వాడు 11 మంది, మరియు 800కు పైగా సాదించిన వారు 8 మంది ఉన్నారని తెలిపారు. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థు లకు అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.



### శ్రీ విద్యా వాహిని కళాశాల..

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కాశీబుగ్గ శ్రీవిద్య వాహిని జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగ విద్యార్థులు పల్లి ప్రవళిక 987/1000 మద్దిల రేష్మ 984/1000 అత్యధిక మార్కులు సాధించారు మరియు 900 మార్కులు పైబడి సుమారు 35 మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సాధించి ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో బందాపు పూజిత 457/470 సకల భక్తుల వంశీ 454/470 బైపీసీ విభాగంలో శిష్టు రాకేష్ 426/440 పోందర చార్మి పాత్రో 422/440400 మార్కులు పైబడి సుమారు 30 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు అత్యధిక మార్కులు, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినందుకు విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు, అధ్యాపకులకు కళాశాల యాజమాన్యం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పైల తిరుమలరావు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆయుధం గిరిబాబు, జూనియర్ కళాశాల ఏవో పైల మన్మధరావు అభినందించారు.



## ఉద్దానం ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి

**పలాస, ఏప్రిల్ 12 (వార్త):** ఉద్దానం ప్రాజెక్టు పలాస మున్సిపాలిటీకి త్రాగునీరు అందించేందుకు చేపడుతున్న పనులు సకాలం పూర్తి చేసి మున్సిపాలిటీకి తాగునీరు సరఫరా చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఆదేశించారు. త్వరలో ప్రారంభించబోయే ఉద్దానం ప్రాజెక్ట్ మంచినీటి పథకం పైపులైన్ పనులు శనివారం పర్యవేక్షించారు. ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుండి పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘమునకు వాటర్ సప్లై కొరకు అక్కుపల్లి జంక్షన్ నుండి స్థానిక ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ వద్ద గల ఓవర్ హెడ్ ట్యాంకుల వరకు నిర్మితమవుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులను కమిషనర్ పర్యవేక్ష చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పైప్లైన్ పనులను వేగవంతం చేసి అనుకున్న సమయాని కంటే ముందుగానే పూర్తి చేయవలసిందిగా సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలాసలో రేషన్ డిపో సీజ్



**పలాస, ఏప్రిల్ 12 (వార్త):** పలాస నెహ్రూ నగర్ లో గల ప్రభుత్వ రేషన్ రామరాజు చెందిన డిపోను పలాస మండలం రెవిన్యూ అధికారి కగేశ్వరరావు సీజ్ చేశారు. రేషన్ డిపో డీలర్ రామరాజు పై కార్డుదారులు ఇచ్చిన ఫిర్యాదుపై అరేయ్ తన సిబ్బందితో కలిసి డిపోను పరిశీలించి రేషన్ కార్డు దారులను అడిగి విషయాన్ని తెలుసుకున్నారు. బియ్యం పంచదార, కందిపప్పు లాంటి నిత్యవసర వస్తువులను తప్పుడు తూకముతో సుమారు 250 గ్రాములు నుండి 300 గ్రాముల వరకు తగ్గించి కార్డుదారులకు అందజేస్తున్నందున డిపోను సీజ్ చేసినట్లుగా అధికారులు తెలిపారు. డిపో డీలర్ మాత్రం తనకు ప్రభుత్వం ఇచ్చే కమిషన్ చాల నందుకే ఇలా చేస్తున్నానని డిపోలో పనిచేసే సిబ్బందికి జీతం ఇవ్వాలంటే నేను ఎక్కడ నుంచి తెచ్చి ఇస్తానని మాట్లాడడంతో అధికారులు ఆశ్చర్యపోయారు.

## పాఠశాలను తరలించొద్దు!

### -మర్రిపాడు ప్రాథమిక పాఠశాల వద్ద తల్లిదండ్రులుఆందోళన

**మెళియాపుట్టి, ఏప్రిల్ 12(వార్త):** మర్రిపాడు సి గ్రామములోనున్న పాఠశాలను తరలించొద్దని ప్రాథమిక పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం నాడు ఆందోళన చేశారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మర్రిపాడు సీ గ్రామంలోనున్న పాఠశాలలో ఒకటొక తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 16 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న నేపథ్యంలో 3, 4 ,5 తరగతులను తదుపరి విద్యా సంవత్సరంలో జలక లింగపురంలొ నున్న పాఠశాలకు తరలిస్తున్నట్టు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుడు వెంకటేశ్వరులు తెలియజేస్తూ ఈ విషయమై విద్యార్థుల్లో తల్లిదండ్రులు ఆమోదించాలని తెలుపగా దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు నిరాకరించి, పాఠశాల వెలుపల విద్యార్థులతో కలిసి తమ పాఠశాలను తరలించొద్దని నినాదాలు చేస్తూ తమ గ్రామంలోనే కొనసాగించాలని ఆందోళనను వ్యక్తం చేశారు. తరలిస్తే తమ పిల్లలకు సంబంధిత బదిలీ దృవీకరణపత్రలు ఇవ్వాలని కోరారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారులు ఎస్. దేవేందర్, ఎం. పద్మనాభంలు పాఠశాల వద్దకు చేరుకొని ప్రభుత్వ ఆదేశాలు మేరకు పాఠశాల ఇక్కడి నుండి తరలిపోతుందని తెలియజేస్తూనే ఇదే విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెల్తామని తెలపడంతో తల్లిదండ్రులు వెనుదిరిగినట్టు తెలుస్తుంది. ఆందోళన చేసిన వారిలో పాఠశాల చైర్మన్ కె. అప్పలస్వామి, యు. బాలరాజు, పి. శోభన్ బాబు, పి. మణికంఠ తదితరులున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఐరిస్ పాఠశాలలో ప్లానిటోరియం



**రణస్థలం, ఏప్రిల్ 12 (వార్త):** మండల కేంద్రంలోని ఐరిస్ పాఠశాలలో మిస్టరీ మూన్స్ సంస్థ ద్వారా విద్యార్థులకు మొబైల్ ప్లానిటోరియం ప్రదర్శన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కోమనాపల్లి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఆనందంతో పాటు విజ్ఞానాన్ని అందించే కార్యక్రమం ఈ ప్లానిటోరియం అని ఇలాంటి విజ్ఞానం అందించే ప్రోగ్రామ్స్ చేస్తున్న మిస్టరీ మూన్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూర్తి మాస్టర్, మిస్టరీ మూన్స్ అధినేత కళా వెంకటరావు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులను... ఆదుకుంటాం

- 2026 నాటికి ఒక టీఎంసీ నీటిని నిల్వ చేస్తాం
- బిల్లులకు భయం లేదు..స్వయంగా బాధ్యత తీసుకుంటా
- నిర్వాసిత గ్రామాల్లో జాబ్‌మేళాలు
- సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి
- ఐదేళ్లలో అంధకారంలో ఆఫ్‌షోర్ ప్రాజెక్టు
- సాగునీటి ప్రాజెక్టులను గత సర్కార్ గాలికి వదిలేసింది
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- రేగులపాడులో మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యేలు పర్యటన



**పలాస,ఏప్రిల్ 12(వార్త):** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులే కాకుండా రాష్ట్రం అధోగతిపాలైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. సాగు, తాగునీరు అందించే ఆఫ్‌షోర్ ప్రాజెక్టును గత సర్కార్ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది.. ఆఫ్ షోర్ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేస్తాం.. ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లులనుంచి నిర్వాసితుల సమస్య ల పరిష్కారం వరకూ బాధ్యత నాదే అన్నారు. శనివారం పలాస మండలంలోని రేగులపాడు వద్ద ఆఫ్ షోర్ జలాశయం ప్రాజెక్టు పనులను జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, పలాస, పాతపట్నం శాసన సభ్యులు గౌతు శిరీష, మామిడి గోవిందరావు రావు, జలవనరుల శాఖాధికారులు, రైతులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు. రేగులపాడు వద్ద రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు, నిర్వాసితుల సమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టునే కాదు సాగు నీటి వ్యవస్థనే నిర్వీర్యం చేసిందన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రాలేదన్నారు. రూ. 30 కోట్లు బకాయిలను చెల్లించిందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 90 కోట్ల రూపాయల మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల కాలం అందకారంలో ఉన్న ఆఫ్ షోర్ ప్రాజెక్టు పనులకు కూటమి ఊపిరిపోస్తోందన్నారు. 2026 నాటికి ఒక టీఎంసీ నీరు నిల్వా చేయడమే లక్ష్యంగా పనులు ముందుకు సాగించాలని మంత్రి ఆదేశించారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టు నిర్వాసితులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అటు ఉద్దానం, ఇటు టెక్కలి, మధ్యలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ నీటి సమస్యల పరిష్కారానికి కీలకంగా మారుతున్న పలాస ఆఫ్ షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోందన్నారు. ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న 2481 ఎకరాల భూమికి పూర్తి స్థాయి నష్టపరిహారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ పరిధిలోకి వచ్చిన గ్రామాల్లో ప్యాకేజీ మంజూరు కాలేకపోయిన 131 మందికి త్వరలో పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాలు లేని 11 మందికి త్వరలో పట్టాలు అందజేయనున్నట్టు తెలిపారు. గ్రామస్తులు వెలిబుచ్చిన ప్రతీ సమస్యపై స్పందించిన మంత్రి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. సవర చీపురుపల్లిలోని 14 ఎకరాలకు సంబంధించిన పరిహారం, డబుల్ పేమెంట్లు, డి-పట్టాలకు సంబంధించి చెల్లింపులపై సమీక్ష నిర్వహించి తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. దేవాలయ భూములకు పరిహారం విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

### పనులు వేగవంతం చేయండి

ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించిన మంత్రి, వచ్చే మూడు నెలల్లో ఏడున్నర లక్షల మీటర్లు, ఏడాదిలో 17 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిల్లుల క్లియరెన్స్ విషయమై స్వయంగా బాధ్యత తీసుకుంటానని చెప్పారు. రేగులపాడు గ్రామస్థుల ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల కొరతను ప్రస్తావించగా, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పందిస్తూ రెండు, మూడు నెలల్లో అన్ని వసతులు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల పట్టాల కోసం అప్పట్లో విధించిన 5 లక్షల నిబంధన వల్ల దరఖాస్తు చేయలేని వారిని గుర్తించి, వారికి స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్వాసిత గ్రామాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. అలాగే ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి నిర్వాసితులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించేందుకు కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరిష సైతం ఈ ప్రాజెక్టు పనులను పూర్తిచేస్తే రైతులకు నీరందడంతో పాటు పలాస కాశీబుగ్గకు తాగునీటి సమస్య పరిష్కారంఅవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, టెక్కలి, పలాస ఆర్డీఓలు కృష్ణమూర్తి, వెంకటేష్, పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## వేటకు విరామం

(మొదటిపేజి తరువాయి)

ఉండాల్సిన పరిస్థితి. చేపలు గుడ్లు పెట్టి సంతతిని పెంచుకునే సమయంలో ఆసన్న కాలం కావడంతో 61 రోజులపాటు వేట నిషేధం విధించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం చెల్లించే సహాయం రేషన్ కార్డు ఉన్న ప్రతి మత్స్యకాలకు అందజేయాలని జిల్లా మత్స్యకార నాయకులు కోరుతున్నారు. చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేట సాగిస్తే మట్టి సంపద హరించక పోతుంది అన్న ఉద్దేశంతో రెండు నెలల పాటు నిషేధం అమల్లో ఉన్న కాలంలో ప్రతి మత్స్యకారులకు ఈ సాయం అందే విధంగా చర్యలు చేపట్టాలని మత్స్యకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సముద్ర జలాలలో చేపల వేట నిషేధంతో వివిధ చేప, రొయ్యల జాతుల సంతాన ఉత్పత్తి కాలములో తల్లి చేపలు, రొయ్యలను సంరక్షించడం వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం తద్వారా సముద్ర మత్స్య సంపద సుస్థిరతను సాధించవచ్చునని మత్స్యశాఖ చెబుతోంది. ప్రభుత్వం అనుసరించిన ఉత్తర్వులతో సముద్రంలో యాంత్రిక పడవలు మేకనైజడ్, మోటార్ బోట్లు పై మత్స్యకారులు ఎటువంటి చేపల వేట చేయకుండా మత్స్య అభివృద్ధికి సహకరించాలని, నిషేద ఉత్తర్వులను ఉల్లంఘించి చేపల వేట చేస్తే బోట్లు యజమానులను ఆంధ్రప్రదేశ్ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం అనుసరించి శిక్ష అర్హులవుతారని మత్స్య శాఖ అంధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. నిషేధ సమయంలో వేట సాగించిన వారి బోట్లను, బోటులో ఉండే మత్స్య సంపదను స్వాధీన పరుచుకొని, జరిమానా విధిస్తూ డీజిల్ ఆయిల్ రాయితీ అలాగే ప్రభుత్వం అందించే అన్ని రకాల రాయితీ సౌకర్యాలను నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నిషేధ కాలమును కచ్చితంగా అమలు చేయుటకై మత్స్యశాఖ,కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు,నేవీ రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేయడమైందని, మత్స్యకారులంతా సహకరించాలని మత్స్య శాఖ అధికారులు కోరుతున్నారు.

## ధర్మాన్ని పరిరక్షించాలి

### పలువురు స్వామీజీలు ఆధ్యాత్మిక ప్రసంగాలు



**పొందూరు, ఏప్రిల్ 12 (వార్త):** ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందని పాసర్లపాటి శ్రీనివాస బంగా రయ్య శర్మ అన్నారు. లయిదాం శివానంద ధర్మక్షేత్రంలో శ్రీరామలీలా కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఆధ్యాత్మిక మహాసభలో భక్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్యాత్సు పోకడల నేపథ్యంలో హిందూ ధర్మాన్ని విశ్మరిస్తున్నారని, దీనివల్ల లోకంలో అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. అనాధిగా వస్తున్న సనాతన ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ ఆధ్మాత్మిక మహాసభలో రాధా మనోహరదాసు, హయగ్రీవాచార్యులు, శ్రవన చైతన్యానందస్వామి, సత్య జ్ఞాననందా సరస్వతి, దయానంద దత్తస్వామి, శ్రీను సిద్ధాంతి, శ్రీనివాస రామానుజం దాసు, సద్గుర భవానీ స్వామి, తదితరులు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. రాష్ట్రం నలుమూలలనుంచి వచ్చిన వేలాది మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం ధర్మక్షేంత్రంలోగల కొలనులో తెప్పోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్ర ప్రభువులవారి ఉత్సవ విగ్రహాలను తెప్పోత్సవంలో ఊరేగించారు. శ్రీరామ నామస్మరణలతో లయిదాం పరిసర ప్రాంతాలు భక్తితో పరవశించిపోయాయి.



## మహాత్మా.. క్షమించు

- విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న దుండగులు
- దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు

**హిరమండలం, ఏప్రియల్ 12 (వార్త):** గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు పాక్షికంగా ధ్వంసం చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శనివారం గ్రామస్తులు అందజేసిన వివరాలు ప్రకారం మండలంలో సుభలాయ్ పునరావాస కాలనీ ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి సంబంధించిన ముక్కుచెవి తదితర అవయవాలకు సంబంధించినవి పగలగొట్టారు. దీంతో పాటు విగ్రహంపై మట్టి పూయటం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారు. దీంతో పాటు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా అపరిశుభ్రత వాతా వరణం కల్పిస్తున్నారని వారు తెలిపారు. విగ్రహం పాక్షికంగా ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546